క్లుప్తంగా

కంటి వైద్య శిబిరం

చండూరు : జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహకారంతో చండూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం, లయన్స్ క్లబ్ ఆఫ్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ ప్రారంభించారు. శిబిరంలో 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 35 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత, తేలుకుంట్ల జానయ్య, మిర్యాల శ్రీనివాస్, తాడిశెట్టి వెంకన్న, శ్రీధర్, సంపత్, రాంబాబు, కొత్తపాటి సతీష్, సానయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక


కొల్లు వివేక్, అధ్యక్షుడు

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో వివేకానంద యువజన మండలి నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొల్లు వివేక్, ఉపాధ్యక్షుడిగా పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శిగా బుడిగె మహేష్, కార్యదర్శులుగా చౌగోని రాజశేఖర్, కొప్పు చిన్న సందీప్, క్లబ్ ఇన్‌చార్జ్‌గా కొల్లు మణికంఠ, కోశాధికారిగా నర్సింగ్ లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులుగా బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధాకృష్ణ, పుట్ట జాని, పుట్ట సందీప్‌లు ఎన్నికయ్యారు.

వీఓఏల సంఘం మండల అధ్యక్షుడిగా రఘు

మునుగోడు: వీఓఏల సంఘం మండల అధ్యక్షుడిగా సింగారం గ్రామానికి చెందిన పిట్టల రఘు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలోని సంఘమిత్ర కార్యాలయంలో మండలంలోని వీఓఏలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని నూతన కమిటీని ఎన్నుకున్నారు. రావిగూడెంకు చెందిన శివరాత్రి వెంకన్న ఉపాధ్యక్షుడిగా, కార్యదర్శిగా కొంపల్లి సుజాత, సహాయ కార్యదర్శిగా బేరి నర్సింహ, కోశాధికారిగా వేమిరెడ్డి ధనమ్మను ఎన్నుకున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మర్రిగూడ : మండలంలోని పలువురికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ అందజేశారు. కమ్మగూడ గ్రామానికి చెందిన యార్నేని బీర్లమ్మకు రూ.50వేలు, ముడావత్ రాజుకు రూ.46వేలు, యార్నేని వంశీకి రూ.21వేలు, యరగండ్లపల్లి గ్రామానికి చెందిన ముద్దం యాదయ్యకు రూ.60వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మార్నేని నిర్మలలూర్దయ్య, మార్నేని ప్రశాంత్, సిలువేరు యాదయ్య పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

కనగల్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ థామసయ్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆరో తరగతిలో 100 సీట్లు 7, 8, 9, 10వ తరగతుల్లో మిగిలిన సీట్లకు ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 13న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఆరో తరగతి, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు 7 నుంచి 10 తరగతులకు ప్రవేశ పరీక్షలను పాఠశాలలో నిర్వహిస్తామని తెలిపారు.

కరాటే పోటీల్లో ప్రతిభ


మెడల్స్ అందుకుంటున్న క్రీడాకారులు

నల్లగొండ టూటౌన్: హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో సెల్యూట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో నల్లగొండ పట్టణ క్రీడాకారులు మెడల్స్ సాధించారు. సోమవారం ఇంటర్నేషనల్ రెఫ్రిసెన్సి కనకరాజు చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్ అందుకున్నారు. షావోలిన్ షోటో ఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ నాంపల్లి కనకారావు పాల్గొన్నారు.

బాలకృష్ణమ్మకు నివాళి

నల్లగొండ: ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు, మాజీ ఎమ్మెల్సీ మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతిని సోమవారం తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ముప్పిడి మల్లయ్య, నిమ్మనగోటి జనార్దన్, తరాల పరమేష్‌యాదవ్, నంద్యాల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కనగల్: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని సోమవారం పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి. పద్మ ఆవిష్కరించారు. ఎంఈఓ వి.పద్మ, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏమిరెడ్డి సైదిరెడ్డి, గుర్రం కేశవులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు కాలం నారాయణరెడ్డి, పాశం రామకృష్ణారెడ్డి, నలపరాజు వెంకటేశం, తరాల జగదీష్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా పశువైద్యశాలలు

- వేధిస్తున్న సిబ్బంది కొరత
- అత్యవసర వైద్యం అందక మృత్యువాత పడుతున్న మూగజీవాలు
- ఆందోళన చెందుతున్న పాడిరైతులు


శివన్నగూడ పశువైద్య కేంద్రం


కొండూరు పశువైద్య కేంద్రం

మర్రిగూడ : మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పశువైద్యశాలలు ఏళ్లుగా నిరుపయోగంగా ఉంటున్నాయి. దీంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మర్రిగూడ పశు వైద్య సబ్‌సెంటర్ అయిన శివన్నగూడ, కొండూరు గ్రామాల్లోని వైద్యశాలలు పూర్తిగా మూసివేయడంతో పాడి రైతుల తిప్పలు వర్ణనాతీతం. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆస్పత్రుల్లో పశు వైద్యసిబ్బంది ఉన్నారా? లేరా? ఉండి కూడా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా అని పాడిరైతులు ఆయోమయంలో ఉన్నారు. 2019 పశుగణన ప్రకారం మండల వ్యాప్తంగా 7365 పశువులు, 33503 గొర్రెలు, మేకలు ఉన్నట్లు వైద్యసిబ్బంది పేర్కొన్నారు.

సకాలంలో వైద్యం అందక..

మండల కేంద్రం తప్ప శివన్నగూడ, కొండూరు పశువైద్య శాలలో పశువైద్యులు, వైద్యసిబ్బంది లేకపోవడంతో అనేక మూగజీవాలకు సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. దీంతో పాడిరైతులు ఆర్థికంగా నష్టపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి పశువైద్యులతోపాటు వైద్య సిబ్బందిని నియమించి ఈ గ్రామాల్లోని సబ్ సెంటర్ల పరిధిలోని పాడి రైతులకు సహకరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల పాడి రైతులు ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

డాక్టర్లు అందుబాటులో లేరు



మేకలను ఇంటికి తోలుకొస్తుంటే ద్విచక్రవాహనం ఢీకొని ఓ మేక కాలు విరిగింది. గ్రామంలో ఉన్న పశువైద్యశాలకు వెళ్తే వైద్యం చేసేందుకు డాక్టర్లు అందుబాటులో లేరు. మేమే చికిత్స చేసుకోవాల్సి వచ్చింది. డాక్టర్లు అందుబాటులో ఉంటే ఇబ్బందులు తప్పేవి. డాక్టర్లను నియమించి పశువైద్యశాలలో అందుబాటులో ఉండేలా చూడాలి.

– చాపల రవి, రైతు, శివన్నగూడ

ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉంది



మా ఊరిలో ఉన్న పశువైద్యశాల ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉంది. పశువైద్యశాలను నిర్మించారు కాని అక్కడ వైద్యులను నియమించలేదు. మూగజీవాలు జబ్బుపడి వస్తే వైద్యులు అందుబాటులో లేక మృత్యువాత పడుతున్నాయి. పేరుకు మాత్రమే ఊరిలో ఆసుపత్రి ఉంది కాని ఎప్పుడూ తాళం వేసి ఉంటుంది.

– ఈద పెదమారయ్య, రైతు, కొండూరు

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహాపడి పూజ


నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి

నకిరేకల్ : పట్టణంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన స్వగృహంలో శ్రీ అయ్యప్ప స్వామి తృతీయ మహా పడి పూజ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. శబరిమల గురుస్వామి శ్రీమాన్ శ్రీ వేంకటేశ్వరస్వామి నేతృత్వంలో వేద మంత్రాల నడుమ పడిపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతులు హాజరైనవారందరికీ అల్పాహార ప్రసాదాలను స్వయంగా వడ్డించారు. ఈ వేడుకల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, సినీ నటుడు ప్రభాకర్, మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, రాపోలు రఘునందన్, మంజుల వీరబ్రహ్మం, కందాల పాపిరెడ్డి, గాజుల సుకన్య, బచ్చుపల్లి గంగాధర్‌రావు, గాదగోని కొండయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఉగ్గిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.


రామగిరి(నల్లగొండ): పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ఇరుముడి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 41 రోజు దీక్షలు చేసిన అయ్యప్ప భక్తులు శబరిమల వెళ్లేందుకు ముందు పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు బుర్రి చైతన్య, కేసాని వేణుగోపాల్ రెడ్డి పాల్గొని మాలధారులకు దండలు వేసి కానుకలు సమర్పించారు. గురు స్వాములు శ్యామ్, కొలనుపాక రవికుమార్, కంజర శ్రీను, బుర్రి కార్తీక్‌రెడ్డి, వంగాల అనిల్‌రెడ్డి, బండా శ్రీకాంత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జగిని వెంకన్న, వెంకట్‌రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థులు రాణించాలి

కట్టంగూర్ : హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థులు రాణించాలని చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కందాల రమ అన్నారు. సోమవారం మండలంలోని చెర్వుఅన్నారం ప్రభుత్వ హైస్కూల్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ జట్టుకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 12 వరకు నిర్వహించే శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి నలగొండ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాలయ పుల్లయ్య, ఉపాధ్యాయులు రాంమోహన్‌రెడ్డి, శ్రీనివాస్, కోటిలింగం, నాగేష్, లింగయ్య, సంపత్, కోచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ: ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్‌ల కోసం తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీలు ఈ నెల 20లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ జిల్లా అధికారి విజయేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ, విడాకులు తీసుకున్న మహిళలు, వితంతువులు, అనాథ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా తెల్లరేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రూ.1,50,000లు పట్టణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రూ.2,00,000 మించకూడదని తెలిపారు. తెలంగాణ మైనారిటీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్, ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణ సంస్థ నుంచి టైలరింగ్ కోర్సు సర్టిఫికెట్ ఉన్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి

కట్టంగూర్ : జాతీయ రహదారిపై వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి పరీక్షలు తప్పక చేయించుకోవాలని నల్లగొండ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ లావణ్య అన్నారు. సోమవారం కట్టంగూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 31 వరకు కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డ్రైవర్లు రోడ్డ భద్రత నియమాలను తప్పక పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డీటీఓ మల్లికార్జున్, ఎస్‌ఐ ఎం.రవీందర్, వైద్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త మెనూ అమలు చేయాలని వినతి

నల్లగొండ టౌన్: ప్రభుత్వం సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు కొత్త మెనూ ప్రారంభించినప్పటికీ జిల్లాలో అమలు చేయడం లేదని సోమవారం జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవికి బీసీ విద్యార్థి సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. మెనూ పూర్తి స్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్ గౌడ్, సాయికుమార్, అఖిలేష్‌యాదవ్, రవికుమార్ గౌడ్, పృథ్వీరాజ్, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డేలో కలెక్టర్‌కు వినతుల వెల్లువ


వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నల్లగొండ: నిబంధనలకు విరుద్ధంగా మార్ట్ గేజ్ ప్లాట్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసి చేతులెత్తేసిన సిరి ఇన్‌ఫ్రా డెవలపర్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్.. ఈ నెల 20లోగా విచారించి నివేదిక అందజేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

నల్లగొండ టౌన్: గొల్లగూడ ఆస్పత్రి నుంచి పెద్దబండ వరకు రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ. సలీం, నల్లగొండ పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వారివెంట నర్సింహ, లక్ష్మి, శంకర్, సైదమ్మ, యాదమ్మ, రమేష్, సుజాత, చంద్రమ్మ, జ్యోతి, మారయ్య ఉన్నారు.

చర్యలు తీసుకోవాలని..

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఉన్న ప్రభుత్వ, దేవాదాయ భూములను కాపాడాలని కోరుతూ సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేశ్ మాట్లాడుతూ పెద్దకాపర్తి గ్రామంలో పలు సర్వే నంబర్‌లలో సుమారు 100 ఎకరాల భూమి ఉందని, ఈ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లకు రహదారి నిర్మాణం కోసం ఆక్రమించుకున్నారని ఆరోపించారు. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి, అక్రమ నిర్మాణాలను తొలగించి, హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల రాకేష్, ఏర్పుల దామోదర్ ఉన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన డీఆర్‌డీఏ సిబ్బంది

నల్లగొండ: డీఆర్‌డీఏలో పనిచేస్తున్న ఉద్యోగులు సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి మొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, సిబ్బంది దాసరి రాజు, పి.యాదగిరి, వర్మ, కృష్ణవేణి, ఖాజా, శ్రీవాణి, ప్రసాద్ పాల్గొన్నారు.

దేవాదాయ భూములు కాపాడాలని..

క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

నల్లగొండ టూటౌన్: ఇటీవల వివిధ రాష్ట్రాల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ రగ్బీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దగ్గుపాటి విమల, స్వప్న, ప్రిన్సిపాల్ సాగర్, ములక నాగిరెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ బొమ్మపాల గిరిబాబు, రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, కోచ్ దేవదాస్, మౌనిక, జాతీయ స్థాయి అండర్-14, అండర్-17 రగ్బీ క్రీడాకారులు ఈశ్వర్, ఆకాష్, హరికృష్ణ, సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడు కౌశిక్ పాల్గొన్నారు.

బోధనకు ఆటంకం కలగొద్దు

నల్లగొండ టౌన్ : సమగ్రశిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విద్యార్థుల బోధనకు ఆటంకం కలగకుండా చూడాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ సమగ్రశిక్షా ఉద్యోగుల సమ్మెతో ఎస్సీ ఎస్టీ, బీసీ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యాబోధన అందడం లేదన్నారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. రమావత్ లక్ష్మణ్ నాయక్, సైదానాయక్, కోరే రమేష్, ముస్కు రవీందర్, నవదీప్, స్పందన, సిరి, జగదీష్, జగన్‌నాయక్, సంపత్ వర్షత్, సాయి, నరేష్ పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె


దీక్షలో పాల్గొన్న ఉద్యోగులు

నల్లగొండ టౌన్: తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తు సమగ్ర శిక్షా ఉద్యోగులను చేస్తున్న సమ్మె సోమవారం 28వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట ఆటపాటలతో ధూం ధాం నిర్వహించారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.కృష్ణ, బి.రాజు, మహేందర్, క్రాంతికుమార్, నీలాంబరి, మంజుల, సావిత్రి, పుష్పలత, సాయిలు, కొండయ్య, నాగయ్య, భిక్షం, జానకిరాములు, చారి, పాండునాయక్, చంద్రమౌళి పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ నియామకంపై వీడిన సస్పెన్స్ !

మునుగోడు: ఎట్టకేలకు చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక ఉత్కంఠకు తెరపడింది. ప్రభుత్వం చండూరు మార్కెట్ చైర్మన్ బీసీ జనరల్ కేటాయించింది. మునుగోడు, చండూరు మండలాలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి తమకు చైర్మన్ పదవి ఇవ్వాలని అభ్యర్థించారు. చివరికి మునుగోడు మండలంలోని పులిపులపుల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు దోటి నారాయణను నియమించేందుకు ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు విశ్వసనీయ సమాచారం. నారాయణ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్నారు.

పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి


నల్లగొండ టౌన్ : ధర్నా చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: లాటరీ ద్వారా ఎంపికైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి నిర్మించిన ఇళ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన వారికి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అవుట రవీందర్, సయ్యద్ హాశం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, సరోజ, అరుణకుమారి, విశాలాక్షి, లక్ష్మి, రజని, సుల్తానా, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీ చేయాలి

చిట్యాల : అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేయాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నాగేష్, అవిశెట్టి శంకరయ్య సోమవారం తహసీల్దార్ కృష్ణనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. చిట్యాల, గుండ్రాంపల్లి, వట్టిమర్తి గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, ఆరూరి శ్రీను, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, ఐతరాజు యాదయ్య, ఎం వెంకన్న, పంది నరేష్, కోనేటి రాములు, గోకుల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వినతి

కనగల్: మండలంలోని పొనుగోడు గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పేదలకు పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్తులు తహసీల్దార్ పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 75 ఇళ్లు నిర్మాణం పూర్తి చేసి ఏళ్లు గడిచినప్పటికీ పేదలకు పంపిణీ చేయడం లేదన్నారు. ఇప్పటికే ఇళ్లు లేని 35 పేద కుటుంబాలు డబుల్ బెడ్ ఇళ్లలో అనధికారికంగా నివాసం ఉంటున్నారన్నారు. వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి, మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, ఎస్కే సుల్తానా, నెలగొండ రాశి లింగయ్య, ఎండీ అక్రమ్, నిర్మల, నాగమణి, ముత్తమ్మ, అమృత, దేవకమ్మ, నాయకమ్మ, రాంబాబు, అచ్చాలు ఉన్నారు.

అసంపూర్తిగా ఉన్న ఇళ్ల పరిశీలన

నకిరేకల్(శాలిగౌరారం): జిల్లాలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తిచేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాలిగౌరారం మండలంలోని అడ్లూరు, ఆకారం గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సోమవారం సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రభుత్వం పూర్తిచేయకుండా వదిలివేసిందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండల కార్యదర్శి చలకాని మలయ్య, మక్క బుచ్చిరాములు, కల్లూరి లింగయ్య, సిరుపంగి అంజి, గుండ్లపల్లి వెంకన్న, బల్లెం వెంకన్న, డెంకెల లింగయ్య, షేక్ ఇస్మాయిల్, గద్దపాటి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు


ప్రసంగిస్తున్న క్రైస్తవ మతగురువు క్రీస్తురాజు


మేరిమాత విగ్రహాన్ని ఊరేగిస్తున్న క్రైస్తవులు

కేతేపల్లి: మండల కేంద్రంలోని మేరి జపమాల మాత చర్చిలో సోమవారం క్రీస్తు సాక్షాత్కార (ముగ్గురు రాజుల పండుగ) ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం చర్చి ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక చర్చి విచారణ గురువు మాదాను ప్రాన్సిస్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాతోపాటు పొరుగు జిల్లాల్లోని వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ మత గురువులు, ఏసు క్రీస్తు భక్తులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ముకుందాపురం క్రైస్తవ మత అగ్రపీఠాధిపతి క్రీస్తురాజు తన సందేశాన్నిచ్చారు. అనంతరం క్రైస్తవులకు దివ్య సత్ప్రసాదాన్ని అందజేశారు. వేడుకల్లో చర్చి కమిటీ ప్రతినిధులు పసల ఆరోగ్యయ్య, మాదాను బాలస్వామి, ఆర్లగడ్డ అమర్, జోసఫ్, విజయ్‌రాజు, విజయ్‌కుమార్, పసల దనరాజ్, పాలిశెట్టి జోజప్ప, శౌరి, గుద్దింటి రాయప్ప, క్రైస్తవులు చింతా ఆంథ్రయ్య, బందా లూబెల్, కాల్వ శౌరయ్య, పసల రవి, జార్జి, అవ్వారి రాయప్ప, గుండిగ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతరకు భారీగా తరలి వచ్చిన ప్రజలు

ముగ్గురు రాజుల పండుగ సందర్భంగా ప్రతి ఏటా చర్చి ఆవరణలో జాతర నడుస్తుంది. చర్చి వెలుపల పిల్లల ఆటల వస్తువులు, మహిళల అలంకరణ వస్తువులు, తినుబండారాలు, తదితర దుకాణాలతో వీధి కిక్కిరిసిపోయింది. జాతరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అన్ని మతాల ప్రజలు భారీగా తరలి వచ్చి ఏసుక్రీస్తుకు కొవ్వొత్తులు సమర్పించి మొక్కుకున్నారు. అనంతరం జాతరలో వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేశారు. చర్చిలో మేరి మాత విగ్రహం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మేరిమాత విగ్రహాన్ని, ఏసు శిలువను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు.

రేపటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

- 13వ తేదీన శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహా స్వామి కల్యాణోత్సవం
- 18న ముగింపు వేడుకలు


శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి

నార్కట్‌పల్లి : మండలంలోని శాపల్లి గ్రామంలో గల కమలాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. ఈ నెల 18వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు, కారంపూడి రాకేశ్‌చార్యులు తెలిపారు. నార్కట్‌పల్లి మండల కేంద్రానికి 12 కిమీ దూరంలో ఉన్న శాపల్లి గ్రామానికి దక్షిణ దిక్కున కొండపై శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి స్వయంభువుడిగా వెలిశారు. ఈ ఆలయానికి ఉత్తర దిక్కున శివాలయం, ప్రత్యేక విష్ణు పుష్కరిణి ఉంది.

బ్రహ్మోత్సవాలు ఇలా..

8వ తేదీన స్వామివారు కొండపైకి వెళ్లడం, 9న ప్రబంధ పారాయణం, 10వ తేదీన హనుమంతు సేవ, పరమపదోత్సవం, 11న అంకురార్పణ, 12న ధ్వజారోహణ, (గరుడముద్ద), 13న కల్యాణ మహోత్సవం, 14న అశ్వవాహన సేవ, 15న బలిహారం, నిత్య హోమములు, 16న దివ్య విమాన రథోత్సవం, దోపోత్సవం, 17న శ్రీ పుష్పయాగం, ఏకాంతసేవ, 18న శ్రీ స్వామివారు గ్రామంలోకి వేంచేయుట, రాత్రి శృంగార డోలోత్సవం నిర్వహించనున్నారు. ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు నార్కట్‌పల్లి, కట్టంగూరు నుంచి ఆటో సౌకర్యాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

భక్తులు అధిక సంఖ్యలో వస్తారు



ఎంతో విశిష్టత కలిగిన ఈ ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు భక్తులు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో వస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

– కారంపూడి నరసింహాచార్యులు, ఆలయ అనువంశిక అర్చకుడు

సావిత్రిబాయి ఫూలే ఎక్సలెన్స్ అవార్డులు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని మన స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ దైద నాగరాజు సావిత్రి బాయి పూలే ఎక్సలెన్స్ నేషనల్ అవార్డు అందుకున్నారు. హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో అవార్డు ప్రదానోత్సవం సంస్థ వ్యవస్థాపకుడు దైద వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ ప్రతాని రామకృష్ణ చేతులు మీదుగా దైద నాగరాజు అవార్డు అందుకున్నారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో సంస్థ ద్వారా ప్రతిరోజు 100 మందికి ఆకలి తీర్చడం, ఇతర సేవా కార్యక్రమాలను గుర్తించి హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ తనకు అవార్డు అందజేసిందని నాగరాజు తెలిపారు.

నకిరేకల్(శాలిగౌరారం): మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునిల్ సావిత్రిబాయి పూలే జాతీయ స్థాయి అవార్డును సోమవారం అందుకున్నారు. దైద వెంకన్న, అనిత సారథ్యంలో హోప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. సామాజిక ఉద్యమాలు, సమాజ సేవ, దళిత బహుజన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన విభాగంలో ఈ అవార్డు దక్కినట్లు సునిల్ తెలిపారు.


అవార్డు అందుకుంటున్న దైద నాగరాజు


అవార్డు అందుకుంటున్న బోడ సునిల్